మెయిన్
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ
సంపుటి : 8
సంచిక : 26
పేజీలు : 3
మంగళవారం 12 ఆగస్టు, 2025

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

సార్ ఆ క్లినిక్ మన వాళ్లదే

కొంచెం చూసి తనిఖీలు చేయండి

ఉన్నతాధికారులకు ఫోన్లు

టిమీడియా ,ఆగస్ట్ 11, హైదరాబాద్ :

'సార్ ఆ క్లినిక్ మన వాళ్లదే. మాకు ఫలానా రాజకీయ నాయకులు తెలుసు. కొంచెం చూసి ముందుకు వెళ్లండి' అంటూ కొందరు ఐవీఎఫ్, సరోగసీ కేంద్రాల నిర్వాహకులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఫలానా రాజకీయ నేతలు తమ బంధువులేనని చెబుతూ పరోక్షంగా బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్? హైదరాబాద్? నుంచి ఇప్పటికే 10-15 మంది వరకు సీనియర్? అధికారికి ఫోన్లు చేసి ఇలా చేయడం చూస్తే అక్రమాల జాతర ఏ స్థాయిలో జరుగుతుందో అర్థమవుతోంది.

ప్రత్యేక బృందాలతో తనిఖీలు ముమ్మరం

సికింద్రాబాద్ సృష్టి ఐవీఎఫ్ కేంద్రం అక్రమాల నేపథ్యంలో గ్రేటర్‌లో ఈ తరహా కేంద్రాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. తనిఖీల సందర్భంగా 90 శాతం కేంద్రాల్లో అనేక లోపాలు గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. ఐవీఎఫ్, సరోగసీ కేంద్రాలు అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (రెగ్యులేషన్) యాక్టు 2021, సరోగసీ (రెగ్యులేషన్) చట్టం 2021 నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. చాలా కేంద్రాల్లో ఆ పరిస్థితి లేదు.

కమర్షియల్‌గా సరోగసీ కేంద్రాలు

శివారులోని కొన్ని కేంద్రాలు అసలు రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించుకోకుండానే కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఇక్కడ పని చేసే చాలా మందికి సరైన అర్హతలు లేనట్లు గుర్తించారు. కొంతమంది దళారులను పెట్టుకుని, పిల్లల లేని జంటలను గుర్తించి వారిని ఆయా కేంద్రాల వైపు నడిచేలా చేస్తున్నారు. మరికొన్ని కేంద్రాల్లో ఎగ్స్, స్పెర్మ్? వాటి శాంపిళ్ల నిర్వహణ, ధ్రువపత్రాల్లో సరైన పారదర్శకత పాటించడం లేదని తేలింది. అలాగే రికార్డులనూ సక్రమంగా నిర్వహించడం లేదు. ఈ సరోగసీ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో కమర్షియల్? సరోగసీనే నడుపుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

దీనిపై పూర్తి నిషేధం ఉన్నా లెక్క చేయడం లేదు. సరోగసీ కోసం రూ.లక్షల్లో వసూలు చేస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. ఎగ్, స్పెర్మ్ డోనర్లకు ఆరోగ్య, జన్యు సంబంధిత పరీక్షలు చేయాల్సి ఉన్నా, అవేమీ పట్టించుకోవడం లేదు. ప్రతి ఐవీఎఫ్ క్లినిక్‌లో ఫిర్యాదుల పరిష్కారం, నిబంధనలపై పర్యవేక్షణకు యంత్రాంగం తప్పనిసరి. ఇవి లేకుండానే డబ్బు సంపాదనే ధ్యేయంగా ఈ కేంద్రాలు పనిచేస్తున్నట్లు గుర్తించారు. దీనిపై త్వరలో కుటుంబ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు ఓ అధికారి తెలిపారు. తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని చెప్పారు.

సరోగసీ (రెగ్యులేషన్) చట్టం 2021 నిబంధనలు

చట్ట ప్రకారం, సరోగసీ చేసే జంటకు తమ దగ్గరి బంధువు మాత్రమే సరోగసీ తల్లిగా ఉండాలి.సరోగసీకి తల్లికి ఎలాంటి ప్రయోజనం లేకుండా స్వచ్ఛందంగా బిడ్డనుకనడానికి మాత్రమేఅంగీకరించాలి. సరోగ సీతల్లికివైద్య, బీమాఖర్చులుచెల్లించవచ్చు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో సహాయక పునరుత్పత్తి సాంకేతిక, సరోగసీ బోర్డులను ఏర్పాటు చేస్తుంది.సరోగసీ ప్రక్రియ నిర్వహించడానికి క్లినిక్?లు తప్పని సరిగా నమోదు చేసుకోవాలి. కేంద్రాలు తప్పనిసరిగా ప్రభుత్వ అధికారులు జారీ చేసిన లైసెన్స్ కలిగి ఉండాలి.

కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

టి మీడియా, ఆగస్టు 11,హైదరాబాద్:

ఎస్ ఎల్ బి సి టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ ఎల్ బి సి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఎస్ ఎల్ బి సి కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఎస్ ఎల్ బి సి టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు.మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి వివరించారు,.



- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
- ఘటనలు జరగకుండా చర్యలు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం

టీ మీడియా,ఆగష్టు 11, అమరావతీ బ్యూరో :

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. 'స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ పథకం అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అలానే చార్జీపై ప్రభుత్వం ఇస్తోన్న రాయితీ మొత్తాన్ని తెలుపుతూ జీరో ఫేర్ టికెట్ జారీ చేయాలని ఆదేశాల్లో తెలిపింది.తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఈ పథకం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు ఈ పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపింది.బస్సుల్లో రద్దీగా ఉన్నప్పుడు కొందరు ప్రయానికులు ఉద్దేశపూర్వకంగా గొడవ పడినా, అమర్యాదకరంగా ప్రవర్తించినా రికార్డు చేయనున్నారు. ఏదేని ఘటనలు జరిగినా వీడియోను సమగ్రంగా విశ్లేషించి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అలానే బస్టాండ్?లలో తగిన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.ఈ పథకం పూర్తిగా అమలులో ఉంటుంది: గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. అన్ని ఒడిదుడుకులను

మితగా 3లో....

అవినీతిని అడ్డుకుంటున్నారు

అక్రమ సొమ్మును రికవరీ చేయలేదు

టిమీడియా ,ఆగస్ట్ 11, హైదరాబాద్ :

అక్రమార్కులపై కొరడా ఝుళిపించడంలో నూతన రికార్డులు సృష్టిస్తున్న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అక్రమార్జనను స్వాధీనం చేసుకోవడంలో పెద్దగా ముందుకు వెళ్లలేకపోతోంది. కారణాలను విశ్లేషిస్తే వ్యవస్థాపరమైన అవరోధాలూ ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. ఎన్నో కేసులు దర్యాప్తు దశలో మగ్గుతున్నాయి. ఉదాహరణకు 2019 సంవత్సరంలో నమోదైన బీమా వైద్య సేవల కేసు దర్యాప్తు ఇప్పటికీ కొలిక్కి రాలేదు.ఇటీవల ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టైన నీటి పారుదల శాఖ మాజీ ఈఎన్సీ మురళీధర్‌రావు ఆస్తుల విలువ రూ.వందల కోట్లలో ఉంటుందని అంచనా. అయన ఒక్కరే కాదు, ఇటీవల పట్టుబడ్డ నూనె శ్రీధర్, హరిరాంల ఆస్తులు కూడా మార్కెట్ విలువ ప్రకారం రూ.వందల కోట్లలో ఉంటాయి. అధికారిక లెక్కల ప్రకారం ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో గత సంవత్సరం రూ.97,42,67,000, ఈ సంవత్సరం ఇప్పటి వరకూ రూ.27,66,60,000 విలువైన ఆస్తులను గుర్తించారు. మార్కెట్ విలువ ప్రకారం ఈ మొత్తం తక్కువలో తక్కువగా అంతకు ఇరవై రెట్లయినా ఎక్కువగా ఉంటుంది.

విచారణకు అనుమతి రాకుండా మేనేజ్

అక్రమార్కులపై కేసు నమోదు చేసిన తరువాత పలు ప్రక్రియలు ముగిశాక న్యాయవిచారణకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరతారు. ఇక్కడ నుంచే ఆట ప్రారంభమవుతుంది. పలుకుబడి ఉన్నవారు న్యాయ విచారణకు అనుమతి రాకుండా మేనేజ్ చేసుకుంటారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఒక ఐఏఎస్ అధికారి మహబూబ్‌నగర్‌లో బినామీ పేర్లతో భూముల కొనుగోలుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసులో న్యాయ విచారణకు అనుమతే రాలేదు. ఇప్పుడు ఆ అధికారి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం పదవీ విరమణ చేసిన ఒక పోలీసు ఉన్నతాధికారి కేసుదీ ఇదే పరిస్థితి. ఒకవేళ తప్పదు అనుకుంటే మధ్యేమార్గంగా కేసు తీవ్రతను తక్కువగా చూపుతూ శాఖాపరమైన విచారణ సరిపోతుందని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తెప్పించుకుంటారు. అదీ కాదంటే ట్రైబ్యునల్ ఫర్ డిసిప్లినరీ ప్రొసీడింగ్స్‌తోనో లేదా కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరీస్‌తోనే విచారణకు సిఫార్సు చేయించుకుంటారు. కేసు ఇక్కడకు వచ్చిందంటే ఇక మూలనపడినట్లే. నిబంధనల ప్రకారం జైలుకు వెళ్లిన అధికారులను సస్పెండ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 6 నెలల్లోనే వారికి మళ్లీ పోస్టింగ్ ఇస్తుంది. కేసు మాత్రం ఎటూ తేలకుండా

మితగా 3లో....

వీధుల్లో ఒక్క కుక్క ఉండకూడదు

వెంటనే షెల్టర్లకు తరలించండి

సుప్రీంకోర్టు ఆదేశం

2లో...

రూ.లక్షకు 2 రోజులకే రూ.2 వేల వడ్డీ

రైతన్నల నడ్డి విరిస్తున్న వడ్డీ వ్యాపారులు

3లో...

ముఖ్యమైన అంశాలపై వివరంగా చర్చించా

- జెలెన్‌స్కీకి ప్రధాని మోదీ ఫోన్

టీ మీడియా,ఆగష్టు 11, ఢిల్లీ బ్యూరో:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్? జెలెన్?స్కీతో ఫోన్?లో మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన తాజా పరిణామాల గురించి జెలెన్? స్కీ ప్రధాని మోదీకి వివరించారు. ఈ విషయాన్ని ఇరు నేతలూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఉక్రెయిన్?తో యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు

3లో...

చినుకు పడితే వాహనదారుల్లో గుబులు

- నీళ్లలో మునిగి మెకానిక్ షెడ్డుకు

టి మీడియా, ఆగస్టు 11, హైదరాబాద్ బ్యూరో:

హైదరాబాద్‌లో ఏ ప్రాంతాల్లో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి? వర్షం పడితే ఎక్కడ నీరు నిలిచి వాహనదారులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు? అందుకు అసలు కారణాలు ఏమిటీ? ఇలా అన్నీ విషయాల్లో గ్రేటర్ హైదరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులకు పూర్తి స్పష్టత ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కార మార్గాలు అన్వేషించి ప్రతి సంవత్సరం పేజీల కొద్దీ నివేదికలూ సిద్ధం చేస్తున్నారు. కానీ దురదృష్టం ఏంటంటే వాటిని అమలు చేసేందుకు కార్యాచరణ ముందుకు సాగడం లేదు.

వ్యక్తిగత వాహనాలకు ప్రాధాన్యం

ఫలితంగా వర్షాకాలంలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వారు బయటపడేందుకు సప్తసముద్రాలు దాటాల్సినంత పరిస్థితి ఏర్పడుతోంది. అనధికార లెక్కల ప్రకారం ప్రతి వేయి మంది జనాభాకు సుమారు 800 వాహనాలున్నట్లు అంచనా ఉంది. కొవిడ్ తరువాత వ్యక్తిగత వాహనాలకు ప్రాధాన్యం మరింత ఎక్కువగా పెరిగింది. వాటి సంఖ్యకు తగినట్లు రహదారుల విస్తరణ పనులు చేపట్టకపోవడం, ఆక్రమణలు పెరగటంతో నగర రోడ్లపై ప్రయాణం చేయాలంటే పరిస్థితి నరకంగా మారుతోంది. నగరంలోకి ప్రవేశించే కాలం చెల్లిన వాహనాలపై గట్టి నిఘా లేకపోవడం వంటి అంశాలు ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతోంది.

శనివారం(జులై 09) రాత్రి 10 గంటలకు ఓ ప్రైవేటు ఉద్యోగి ఖైరతాబాద్ నుంచి బయల్దేరి దిల్‌సుఖ్‌నగర్‌కు రాత్రి 12 గంటలకు చేరుకున్నారు. భారీ వర్షానికి మలక్‌పేట్ వద్దనున్న రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరద చేరి ఇరువైపులా రాకపోకలు నిలిపివేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దశాబ్దాలుగా చాదర్‌ఘాట్ మార్గంలో సమస్య పరిష్కరించాలని ట్రాఫిక్ పోలీసులు సంబంధిత శాఖలకు తెలియజేస్తున్నా ఫలితం మాత్రం ఆశించినంత ఉండటం లేదు.ఆదివారం సైతం గ్రేటర్ పరిధిలో వాహనదారులకు చుక్కలు కనిపించాయనే చెప్పుకోవాలి. రాఖీ పండగకు నగరం నుంచి జిల్లాలకు వెళ్లి తిరిగొచ్చే జనాలు, వివాహాది శుభకార్యాలకు హాజరయ్యేవారు, సెలవు రోజని కుటుంబాలతో వ్యాహ్యాళికి వచ్చిన వారి వాహనాలతో రహదారులు కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ కొరవడటంతో ఎక్కడికక్కడ వాహనాలు గంటల తరబడి నిలిచిపోవడంతో భారీ ట్రాఫిక్? జామ్ ఏర్పడింది. ఇటీవల లక్డికాపూల్ మీదుగా వెళ్తుండగా మాసబ్‌ట్యాంక్ వద్ద పై వంతెనపై ఓ మినీలారీ ఇంజిన్?లో సమస్యతో అకస్మాత్తుగా ఆగిపోయింది. దానికి రిపేర్? చేయించి పక్కకు తీసేంత వరకు సుమారు 2 గంటలు ఆ మార్గంలో ప్రయాణించే వారికి తీవ్ర అవస్థలు తప్పలేదు.

63 ప్రాంతాలు గుర్తింపు

నగరంలో భారీ వర్షం కురిస్తే చాలు ఇక అంతే. రహదారులు కొన్ని గంటల పాటు చెరువుల్లా దర్శనమిస్తాయి. వర్షం నీటితో పాటు నాలాల ఆక్రమణలు, మ్యాన్‌హెూళ్ల నిర్వహణ లోపంతో మురుగు రోడ్లపైకి వచ్చి చేరి పరిస్థితులు చేయి దాటుతున్నాయి. గ్రేటర్ పరిధిలో ప్రధానంగా 63 నీరు నిలిచే ప్రాంతాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లక్డీకాపూల్-ఎస్సార్‌నగర్, ఆసిఫ్‌నగర్, ఫలక్‌నుమా, మాదాపూర్-సికింద్రాబాద్, గచ్చిబౌలి-టోలిచౌకి, అంబర్‌పేట్, కాచిగూడ వంటి ప్రధాన మార్గాల్లో వర్షం కురిసినప్పుడల్లా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అయినప్పటికీ అధికార యంత్రాంగం స్పందన అంతంత మాత్రమే.మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

వీధుల్లో ఒక్క కుక్క ఉండకూడదు

- వెంటనే షెల్టర్లకు తరలించండి
- సుప్రీంకోర్టు ఆదేశం

టిమీడియా ,ఆగస్ట్ 11, ఢిల్లీబ్యూరో:

దేశ రాజధాని దిల్లీలో కుక్క కాటు కేసులు పెరిగిపోతున్న వేళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా డాగ్? షెల్టర్లు ఏర్పాటు చేసి వాటిని తరలించాలని సూచించింది. ఏదైనా సంస్థ లేదా వ్యక్తులు వీధి శునకాలను తీసుకెళ్లకుండా అడ్డుకుంటే తదుపరి చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. వీధి కుక్కల బెడద చాలా దారుణంగా ఉందన్న సుప్రీంకోర్టు, ప్రజా ప్రయోజదనాలు దృష్టిలో పెట్టుకుని ఈ ఆదేశాలను జారీ చేస్తున్నట్లు పేర్కొంది.దిల్లీ ప్రభుత్వం సహా స్థానిక యంత్రాంగాలు కలిసి ఈ డాగ్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ డాగ్ షెల్టర్లలో తగినంత సిబ్బందిని ఉంచి స్టెరిలైజేషన్, ఇమ్యునైజేషన్ ప్రక్రియలను సత్వరమే చేపట్టాలని నిర్దేశించింది. పరిస్థితి చాలా భయంకరంగా ఉందన్న సుప్రీం, తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అన్ని వీధుల నుంచి శునకాలను వెంటనే తీసుకెళ్లడం ప్రారంభించాలని సూచించింది. అయితే ఈ ప్రక్రియ ఎలా నిర్వహించాలో అధికారులు నిర్ణయించుకోవచ్చని సూచించింది. వాటిని తిరిగి వీధులు, కాలనీలలో విడుదల చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వీధి శునకాలను

తీసుకెళ్లకుండా ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. శిశువులు, చిన్నారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వీధికుక్కల బారిన పడకూడదని పేర్కొంది.దేశంలో వీధి కుక్కల బెడదపై మీడియాలో వచ్చిన కథనాలకు సుప్రీంకోర్టు స్పందించి, ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించింది. జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం విచారణను చేట్టింది. అయితే ఈ విషయంపై కేంద్ర నుంచి మాత్రమే వాదనలు వింటామని జంతు ప్రేమికులు లేదా మరే ఇతర పార్టీ నుంచి వచ్చిన పిటిషన్లనపై విచారించలేమని స్పష్టం చేసింది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఆదేశాలను జారీ చేశామని ధర్మాసం పేర్కొంది.

వారి ప్రాణాలను తిరిగి తీసుకువస్తారా?'

వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దివాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరారు. అందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. అయితే, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడం వల్ల అది నిలిచిపోయిందని వివరించారు. దీంతో ఆగ్రహించిన ధర్మాసనం రేబిస్?తో చనిపోయిన వారని జంతు ప్రేమికులందరూ కలిసి తిరిగి తీసుకురాగలుతారా? అంటూ ప్రశ్నించింది. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. వీధి కుక్కులను దత్తత తీసుకోవడానికి కూడా అనుమతించబోమని కూడా పేర్కొంది. కుక్క కాటు కేసులను నివేదించడానికి వారంలోపు ఒక హెల్ప్?లైన్?ను ప్రారంభించాలని పౌర అధికారులకు సూచించింది.

నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

- పాలుగొన్న జిల్లా వ్యాధి నిరోధక అధికారి డాక్టర్ పరిమళ

టీ మీడియా ఆగస్టు 11, పెబ్బేరు:

పెబ్బేరు పి హెచ్ సీ మున్సిపల్ పట్టణ పరిధిలోనీ కస్తూర్బా బాలికల విద్యాలయం లో జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండా జోల్ టాబ్లెట్లు మింగిస్తున్న జిల్లా వ్యాధి నిరోధకాల అధికారి డాక్టర్ పరిమళ, వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ కచ్చితంగా ఆల్బెండజోల్ టాబ్లెట్ మింగించాలి, ఈ టాబ్లెట్ వలన కడుపులో నులిపురుగులు ఉంటే అవి నశించిపోతవి, ఆ నులి పురుగులు ఉండడము వలన పిల్లలకు రక్త హీనత మరియు నిరసముగా ఉండము ఉంటుంది. ప్రతి ఆరు నెలల కు ఒక సారి ఈ అల్బెండజోల టాబ్లెట్ తీసుకోవాలి, ఈ రోజు హాజరు కాని పిల్లలందరికీ ఈ నెల 18వ తేదీన తప్పకుండా వేయించాలని అక్కడున్న వైద్య సిబ్బంది కి చెప్పటం జరిగింది .కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి డాక్టర్ ప్రవళిక పల్లె దవాఖాన డాక్టర్ సుధారాణి వ్యాక్సిన్ అధికారి పరశురామ్ ప్రిన్సిపాల్ పద్మ , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ పర్యవేక్షణ చేసిన అధికారులు

టి మీడియా, ఆగస్టు 11 ,ఆత్మకూరు

ఏడిఏ దామోదర్, తాసిల్దార్ చంద్ బాషా మండల వ్యవసాయాధికారి వినయ్‌కుమార్ ఆత్మకూరు మండల ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించి యూరియా పంపిణీని పర్యవేక్షించారు.రైతుల రిజిస్టర్ యూరియా స్టాక్, ఈ పి ఓ ఎస్ స్టాక్‌ను సరిచూసి ధృవీకరించారు.రైతులకు ఈ దశలో అవసరమైతే మాత్రమే యూరియా తీసుకోవాలని సూచించారు.పై పాటు ఎరువు కోసం నానో యూరియాను వినియోగించాలని కోరారు.రైతులకు యూరియా సరఫరా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఎటువంటి డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు యూరియాను విక్రయించరాదని, ఉల్లంఘన చేసిన వారి మీద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

టీ మీడియా,ఆగస్టు 11,రామగుండం ప్రతినిధి :

రామగుండం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు.ఈ సందర్భం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రామగుండం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వారంలో మూడు రోజులు మాత్రమే కళాశాలకు వస్తున్నారని,మిగతా రోజుల సంగతి మాకు తెలియదని విద్యార్థులు చెప్పారని ఆయన అన్నారు.ప్రధానంగా విద్యార్థులకు పాఠాలు బోధించడానికి సరిపడు ప్రొఫెసర్లు లేనప్పటికీని, ప్రిన్సిపాల్ గా పాఠాలు బోధించకుండా, ప్రొఫెసర్ల కొరతపై దృష్టి పెట్టకుండా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పాఠాలు బోధించి పోటీ తత్వాన్ని పెంపొందించి తెలంగాణ రాష్ట్రంలోనే రామగుండం మెడికల్ కళాశాలను మొట్టమొదటి స్థానంలో నిలిపి చరిత్ర సృష్టించే అవకాశం ఉన్నప్పటికీని ఇవేమీ పట్టించుకోకుండా మా జీతం మాకు వస్తే చాలు, విద్యార్థుల భవిష్యత్తుతో మాకేం పని అనే విధంగా వ్యవహరిస్తున్నారని, విద్యాబుద్ధులు నేర్పించాల్సిన వారు వారంలో మూడు

రోజులు గైర్హాజరైతే విద్యార్థులకు ఏం సందేశం ఇస్తారని ఆయన విమర్శించారు.అదేవిధంగా అసలు ఈ ప్రిన్సిపాల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాలా! ప్రభుత్వ దవఖాన సూపరిడెంటా!! అని ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ దవఖానలో విధులు నిర్వహించే కొంతమంది దళిత సిబ్బందిని కక్షపూరితంగా సస్పెండ్ చేయడం జరుగుతున్నది,ప్రభుత్వ దవఖానకు ప్రిన్సిపాల్ కి ఏం సంబంధం ఉన్నదని, సస్పెండ్ చేసివారినియుద్ధ ప్రాతిపాదికన ఉద్యోగంలో తీసుకోవాలని ఆయన డిమాండ్చేశారు. నియమనిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తూ,ప్రభుత్వ దవఖానలో జోక్యం చేసుకుంటున్న ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని, కార్యాలయాలు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్, అక్కపాక సాయి చరణ్,జశ్వంత్, సజన్,సాయి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాతృమూర్తి జ్ఞాపకార్థంగా చీరల పంపిణీ

టీ మీడియా, ఆగస్టు 11, పెబ్బేరు :

ప్రేమకు అర్థం తెలియాలంటే చూడాల్సింది నిఘంటువు కాదు, అమ్మ ముఖాన్ని అన్నాడో కవి అది అక్షర సత్యం అమ్మ అన్న దేవత లేకపోతే నేను నువ్వు మనం ఈ సమస్త మానవాళి ఉండదని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అక్కి శ్రీనివాస్ గౌడ్ మాతృమూర్తి కీర్తిశేషురాలు అక్కి వెంకటమ్మ ఏడవ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా సోమవారం పెబ్బేరుమున్సిపాలిటీలోని 9,10 వార్డుల మహిళలకు వారి నివాసం దగ్గర కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్, అక్కి మీనా బాబుగౌడ్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా అమ్మ రుణం తీర్చుకోలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, టౌన్ ఉపాధ్యక్షులు రజక నరసింహ భగత్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

- పాలుగొన్నమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

టీ మీడియా, ఆగష్టు 11:ధర్మపురి:

పట్టణ కేంద్రంలో ని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. విద్యార్థులు ఇంట్లోగానిపాఠశాలల్లోగాని పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని,ప్రభుత్వం చేపట్టిన ఉచిత మందులు,టీకాలు సకాలంలో తీసుకోవాలని, మానసికాభివృద్ధికీ పరిశుభ్రత అవసరమని ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో మెరుగైన ఫలితాలుసాధించ గలుగుతారు అని పిల్లలు నిత్యం చేతులు శుభ్రంగా కడుక్కోవాలని,భోజనం చేసే ముందు,తోటి పిల్లలతో ఆటలు ఆడిన తర్వాత గాని మూత్ర విసర్జన చేసినప్పుడు గాని చేతులు కాళ్ళు శుభ్రంగా కడుక్కోవాలని శుభ్రత పాటించాలని,పరిసరాలనుపరిశుభ్రంగాఉంచుకోవడం వల్ల అనేకవ్యాధులను దూరంచేసుకోవచ్చని,ముఖ్యంగా నులిపురుగుల వల్ల వ్యాపించే వ్యాధుల నివారణలో పరిశుభ్రత చాలా అవసరం అని అన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

టెంట్ హౌస్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

- అధ్యక్షులుగా నూతి తిరుపతి ఎన్నిక

టీ మీడియా,ఆగస్టు 11,రామగుండం ప్రతినిధి :

రామగుండం కార్పొరేషన్, గోదావరిఖని ఏరియా,టెంట్ హౌస్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా నూతి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, సోమవారం గోదావరిఖని పట్టణంలో అసోసియేషన్ ప్రమాణ స్వీకారం జరిగింది.నూతనంగా ఎన్నికైన కార్యవర్గంచే అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ప్రమాణ స్వీకారం చేయించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా మామిడిపల్లి దశరథం,కోశాధికారిగా జంగిలి రాజేష్ ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బంజ శ్రీనివాస్,నాయకులు పోచంపల్లి సదానందం, ఇనగంటి రాములు,సతీష్ గౌడ్, ఎండి అంకుష్,మునిగంటి చేరాలు,జనగామ సంపత్,కన్నురి సతీష్,గాజంగి సంపత్,కృష్ణమాచారి,మేకల రాయమల్లు,జంగిలి సతీష్, మల్లేశం,మల్లయ్య ,తదితర సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి,కోశాధికారులను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

గణేష్ ఉత్సవ కమిటీ శాంతి సమావేశం

టీ మీడియా ,అక్టోబర్ 11, ఆత్మకూరు:

ఆత్మకూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో, ఆత్మకూరు మండలం మరియు పట్టణంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో రాబోయే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆత్మకూరు ఎస్ఐ వి. నరేందర్ మాట్లాడుతూ, ప్రజలంతా సామరస్య వాతావరణంలో, సాంప్రదాయ పద్ధతుల్లో ఉత్సవాలను జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, మండపాల నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారుడీజే వినియోగం పూర్తిగా నిషేధం %-% సాంప్రదాయ పద్ధతుల్లోనే ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలనిప్రతి మండప నిర్వాహకుడు ముందుగానే పోలీసు అనుమతి %డ% రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలి.మండపాలు వివాదాస్పద ప్రాంతాల్లో లేదా రహదారులకు అడ్డంకిగా ఏర్పాటుచేయరాదు.మండపాల వద్ద 24/7 సిబ్బంది విధిగా కాపలా కాయాలని మండపాల వద్ద జరిగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు నిర్వాహకులే బాధ్యత వహించాలని, గణేష్ చందాల పేరుతో ప్రజలు లేదా వ్యాపారులను వేధించరాదని,నిమజ్జనం ఊరేగింపులు అందరూ ఒకే రోజు నిర్వహించేందుకు సమన్వయం చేసుకోవాలి.విగ్రహాల ఎత్తు, వాహనాల ఎంపిక, మరియు ఊరేగింపు మార్గం కరెంట్ వైర్లకు అడ్డంకి కాకుండా చూసుకోవాలి.నిమజ్జనం ప్రదేశానికి చిన్న పిల్లలు మరియు మత్తు పదార్థాలు సేవించిన వ్యక్తులను అనుమతించరాదనిపోలీసుల సూచనలను పాటిస్తూ, అందరూ కలసి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, విజయవంతంగా జరుపు కోవాలని ఎస్ఐ వి. నరేందర్ కోరారు.

రవాణా సదుపాయాలతోనే అభివృద్ధి

- శాసనసభ్యులు విజయరమణ రావు

టీ మీడియా ఆగస్టు 11,ఓదెల:

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుసుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామంలోని రాజీవ్ నగర్ నుండి కాల్వ శ్రీరాంపూర్ రహదారి వరకు రూ.1 కోటి 50 లక్షల సీఆర్ఆర్ గ్రాంట్ నిధులతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...మెరుగైన రవాణా సదుపాయాలు ఉంటేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కదంబాపూర్ గ్రామంలోని రాజీవ్ నగర్ నుండి కాల్వ శ్రీరాంపూర్ ఆర్అండ్ బీ రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లను అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నట్టు చెప్పారు. నెలరోజుల్లోగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే, కదంబాపూర్ లోని వివేకానంద విగ్రహం నుండి కనుకుల చౌరస్తా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్టు తెలిపారు. త్వరలోనే ఈ రోడ్డు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే గారు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలక సతీష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు డి. దామోదర్ రావు, పన్నాల రాములు, మాజీ సర్పంచ్ కోడెం అజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్ ప్రెస్ బస్సులు ఆగని ఎండపల్లి

- నిరసన చేపట్టిన గ్రామస్తులు

టీ మీడియా, ఆగష్టు 11,ఎండపల్లి :

నూతనంగా ఏర్పడిన ఎండపల్లి మండల కేంద్రంలో ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపడం లేదని వెంటనే ఆర్ టీ సి అధికారులు స్పందించి ఎక్స్ ప్రెస్ బస్సులు స్టేజి వద్ద ఆగేవిధంగా రవాణా శాఖ అధికారులు చేపట్టాలని అధికారులను కోరుతూ గ్రామస్తులు సోమవారం నిరసన తెలిపారు. జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటికి ఎండపల్లి మండల కేంద్రంలో ఎక్స్ ప్రెస్ బస్సును అపకపోవడంతో ఎండపల్లి మాజీ సర్పంచ్ జలందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్తులు బస్సు షెల్టర్ ముందు కూర్చొని ఎక్స్ ప్రెస్ బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్,జెలందర్,మండల అధ్యక్షుడు జగన్ ఉప సర్పంచ్ సతీష్, మాట్లాడుతూ. ఎండపల్లి మండల కేంద్రంలో విధులు నిర్వహించే వివిధ శాఖ ఉద్యోగులు మండల కేంద్రంలో ఆఫిస్ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు గ్రామస్థులకు ఇబ్బందికరంగా ఉందని అన్నారు.తక్షణమే సంబంధిత అధికారులు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి ఎండపల్లి మండల కేంద్రంలో ఎక్స్ ప్రెస్ బస్సులు నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని అలాగే మండల కేంద్రంలో ప్రయాణ ప్రాంగణం నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ జెలందర్ రెడ్డి, మండల అధ్యక్షులు, జగన్, ఉప సర్పంచ్ సతీష్,బి రవీందర్, ఎస్ రవి, సతీష్ రాజు, బ్రమ్మి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

- వ్యవసాయ అధికారి మురళీధర్

టీ మీడియా , ఆగస్టు 11 ,చిన్నంబావి:

చిన్నంబావి మండలం లోని కొత్త పట్టాదారు రైతులు ఈనెల 13 వ తేదీ లోగా రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని, మండల వ్యవసాయ అధికారి మురళీధర్, ఒక ప్రకటనలో తెలియజేశారు. జూన్ 5 వ తేదీ వరకు పట్టాదారు పాస్ బుక్ వచ్చి, గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని రైతులు, ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. బీమా చేసుకోవడానికి దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసు బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, జిరాక్స్ పత్రాలతో ఈనెల 13వ తేదీ లోగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి మురళీధర్, తెలిపారు.

వధూవరులు లేకుండానే 'వివాహ వేడుక'

- పెరుగుతున్న నకిలీ పెళ్లిళ్ల ఈవెంట్స్
- నిజమైన వాతావరణాన్ని సృష్టించి సందడి

టి మీడియా, ఆగస్టు 11, హైదరాబాద్ బ్యూరో:

ముహూర్తాలతో సంబంధం లేకుండానే హైదరాబాద్?లో పెళ్లిళ్లు జరిగిపోతున్నాయి. అది కూడా పెళ్లి కుమార్తె, కుమారుడు లేకుండానే. వింటే ఆశ్చర్యంగా ఉంది కదూ. ఎప్పుడూ కొత్తదనాన్ని కోరుకునే హైదరాబాద్? నగరవాసుల కోసం కొందరు ఈవెంట్? నిర్వాహకులు ఇలా హైదరాబాదీ 'ఫేక్ వెడ్డింగ్? థీమ్'?తో పార్టీలు నిర్వహిస్తున్నారు. నిజమైన పెళ్లి వాతావరణాన్ని సృష్టించి, అందులో పెళ్లి అనుభూతి చెందేలా వారాంతాల్లో పార్టీలు చేస్తున్నారు. మెరిసే దుస్తుల్లో బంధువులు, బ్యాండ్? బాజా బరాత్?, సంగీత్?, పసందుగా పెళ్లి విందు, వినోదం అన్నీ కలగలిపి ఒక రాత్రి వేడుకను చేస్తున్నారు.

క్రమంగా హైదరాబాద్‌లో విస్తరణ

సోషల్? మీడియాలో ప్రకటనను చూసిన ఆహ్వానితులంతా టిక్కెట్? కొనుగోలు చేసి నిర్వాహకులు చెప్పిన చోటుకు వేడుకకు వస్తారు. ఒకరికొకరు పరిచయం లేని బంధువులంతా ఒక్కచోట చేరి ఈ నకిలీ వివాహానికి వస్తారు. మహిళలు, పురుషులు తప్పనిసరిగా డ్రెస్? కోడ్? పాటిస్తూ వేడుకలో పాల్గొంటారు. మండపం, పూల అలంకరణ, రంగురంగుల లైట్లు, వివాహ వేదికతో పాటు బాలీవుడ్?, టాలీవుడ్ పాటలు, డీజే, లైవ్? బ్యాండ్? వంటి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. దిల్లీ, పుణె, బెంగళూరు నగరాల్లో ఉన్న ఈ పోకడ ప్రస్తుతం హైదరాబాద్?లో విస్తరిస్తోంది. ఈ వేడుక కోసం ఒక్కొక్కరికి సుమారు రూ.1500 నుంచి రూ.3 వేల వరకు తీసుకుంటారు. ఒక్కో ఈవెంట్?కు 100 నుంచి 150 మంది వరకు హాజరవుతారు. క్లబ్?, హోటల్?, ప్రైవేటు వేదికల వద్ద ఇలాంటి వేడుకలు చేస్తున్నారు. ఇతర నగరాల్లో ఈ వేడుకలు భారీ మొత్తంలో ఆదాయం సమకూరడంతో హైదరాబాద్?లో విస్తరించేందుకు నిర్వాహకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆహ్వానితుల కోసం బరాత్

లైవ్ మెహందీ కార్నర్,వింటేజ్ షాదీ కార్,హల్దీ ఫోటో బూత్,నవాబీ ఫుడ్, లైవ్ కౌంటర్లు,సంగీత్ తరహాలో డీజే సెట్,ప్రొఫెషనల్ డీజేలు,లైవ్ ఢోల్,డ్రెస్ కోడ్.మానసిక ఉల్లాసం : ఇలాంటి ఈవెంట్స్? నిర్వహించడం వల్ల నలుగురు పరిచయం అవుతారు. వర్క్? లైఫ్ నుంచి ప్రెజర్? పోతుంది. మానసిక ప్రశాంతత లభిస్తోంది. మరోవైపు సంప్రదాయల పట్ల అవగాహన పెరుగుతోంది. ఇలా ఈవెంట్స్ హాజరైనప్పుడు కుటుంబానికి దూరంగా ఉండి చదువు, ఉద్యోగాలు చేస్తున్నవారికి వాళ్లను మిస్ అయిన ఫీలింగ్ పోతుంది అంటున్నారు. చాలా ఆనందందా అనిపిస్తుందని ఈ వేడుకలకు హాజరైన వారు చెబుతున్నారు.

తలపై అడ్డాకులు...భుజాలపై డోలీలు

- అడవి బిడ్డల వినూత్న నిరసన!

టి మీడియా, ఆగస్ట్ 11,అనకాపల్లి :

జిల్లా రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ కొండ శిఖర గ్రామాల్లో కోందు గిరిజనులు నివాసం ఉంటున్నారు. పితృగడ్డ, నేరెళ్ల బంధ, పెద్దగరువు, లోసింగి, కొత్త లోసింగితోపాటు.. అల్లూరి జిల్లా మూలపేట పంచాయితీ జాజుల బంద గ్రామాల్లో సుమారు 680 మందికి పైగా గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నారు. వీరంతా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నారు. కనీస సౌకర్యాలు వీళ్లకు ఉండవు. విద్య వైద్యం మాట దేవుడు ఎరుగు.. తాగేందుకు కనీసం మంచినీరు సౌకర్యాలు కూడా లేవు. మహిళ గర్భం దాలిస్తే వాళ్ల భయం, బాధ వర్ణనాతీతం. అత్యవసరమైనా.. అనారోగ్యమైనా.. డోలి కట్టాల్సిందే. ఎందుకంటే ఆ ప్రాంతానికి రోడ్డు సౌకర్యం ఉండదు. వాహనాలు వెళ్ళవు. అత్యవసరమైతే డోలి కట్టి కిలోమీటర్ల మేర కొండలు గుట్టలు రాళ్లు దాటుకుంటూ వెళ్లాల్సిందే. బిడ్డ కడుపులో పడి కాన్పు వరకు ప్రాణాలు ఉంటాయో లేవో అన్న ఆందోళనతో ఉంటారు ఇక్కడి ఆడబిడ్డలు, గిరిజనులు.అధికారుల చుట్టూ తిరిగినా.. పాలకులను విన్నవించినా వారి కష్టాలు తీరడం లేదు. దీంతో ఇక చేసేది లేక ఆదివాసీ మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి నిరసన బాట పట్టారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా వినూత్నంగా నిరసన తెలిపి తమ ఆవేదన చెప్పే ప్రయత్నం చేశారు. తలపై అడ్డాకులు పెట్టుకొని డోలి కట్టి నడిచారు. రాళ్లు రప్పలు, కొండలు, గుట్టలు దాటుకుంటూ సుమారు అయిదు కిలోమీటర్ల వరకు నిరసన ప్రదర్శన చేశారు. డోలి యాత్ర చేశారు. విద్యా వైద్యం తాగునీరు సౌకర్యం లేక అష్ట కష్టాలు పడుతున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం లేక గర్భిణీల డోలిమోతలతో ప్రాణాలు ఉంటాయో లేదో అని ఆందోళన చెందారు. అలాగే నాన్ షెడ్యూల్ గ్రామాల్లో షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని.. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని గిరిజనులుగా గుర్తించాలని కోరారు.పిల్లలు చదువుకునేందుకు అంగన్వాడీ నిర్మించాలని, రోడ్లకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాగునీరు, రోడ్డు, అంగన్వాడి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, స్కూలు లేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ గోడు విని తమ కష్టాలు తీర్చాలని కోరారు. ఈ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఉత్సవాలు కాదు.. మాకు సమస్యలు పరిష్కారం చేయండి అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోవిందరావు, పివీ టీజీ సంఘం కార

రూ.లక్షకు 2 రోజులకే రూ.2 వేల వడ్డీ

- రైతన్నల నడ్డి విరిస్తున్న వడ్డీ వ్యాపారులు

టీ మీడియా ఆగస్టు 11, వనపర్తి ప్రతినిధి :

పంట సాగుకు ఆరుగాలం శ్రమించే రైతన్నకు అడుగడుగునా గండాలే ఎదురవుతున్నాయి. వారి అవసరాలను దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. పంట రుణాలు, నవీకరణ కోసం వెళ్లే రైతులను దళారులు అధిక వడ్డీతో దోచుకుంటున్నారు. పంట రుణం మొత్తం చెల్లించలేని తమకు వడ్డీ చెల్లించి రెన్యువల్?కు వెసులుబాటు ఇవ్వాలని కర్షకులు కోరుతున్నారు.

ఏడాదిలోపు చెల్లించి

బ్యాంకులు లక్ష్యం మేరకు రుణాలు ఇస్తుంటాయి. పొందిన రైతులు ఏడాదిలోపు చెల్లించి కొత్తగా తీసుకుంటారు. ఇది వరకు అసలు చెల్లించలేని రైతుల నుంచి కేవలం వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేసేవారు. ఇప్పుడు అసలు, వడ్డీ చెల్లించాలని బ్యాంకర్లు నిబంధన పెట్టారు. అప్పు చెల్లించిన ఒకట్రెండు రోజులకు కొత్త రుణం ఇస్తారు. దీనిని ఆసరాగా చేసుకుని వడ్డీ వ్యాపారులు రెచ్చిపోతున్నారు.

రెన్యువల్ చేయాలంటే పూర్తిగా నగదు కట్టాలి

ఒకేసారి అసలు, వడ్డీ సమకూర్చుకోలేని రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. వీరు ఒకటి, రెండు రోజులకు అప్పిచ్చి అధిక వడ్డీ గుంజుతున్నారు. రూ.లక్షకు రూ.3,000 రైతుల అవసరాన్ని బట్టి రూ.4,000 తీసుకుంటున్నారు. బయట జరుగుతున్న తతంగంతో తమకు సంబంధం లేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. అయితే కొందరు దళారులు కిందిస్థాయి సిబ్బందితో చేతులు కలిపి రుణ ప్రక్రియ వేగవంతమయ్యేలా చూస్తుండటంతో అన్నదాతలు వీరి వద్దకే వెళ్తుండటం గమనార్హం. 'ఈటీవీ భారత్' మహబూబ్‌నగర్ ఎల్‌డీఎం చంద్రశేఖర్‌ను ఫోన్‌లో సంప్రదించగా, బయట వడ్డీ వ్యాపారాలు చేస్తున్న విషయం తమ దృష్టికి రాలేదని చెప్పారు. పాత రుణం చెల్లించిన తర్వాతే మళ్లీ రుణం ఇవ్వాలని, రెన్యువల్ చేయాలంటే పూర్తిగా నగదు కట్టాలనే నిబంధన ఉందని పేర్కొన్నారు.

ఏం చేస్తున్నారంటే

బ్యాంకు రుణం వచ్చిన వెంటనే తిరిగి నగదు చెల్లించేలా ముందుగానే ఒప్పందం చేసుకుంటున్నారు. కొందరు ప్రామిసరీ నోట్లు, ఏటీఎం కార్డులు తనఖా పెట్టుకుని రుణాలు ఇస్తున్నారు.రెన్యువల్ కోసం దళారుల వద్ద అప్పు తీసుకుని రెండు రోజులకే ఆ వడ్డీ కట్టాలి. బ్యాంకు వడ్డీ, దళారుల వడ్డీతో రైతులకు అదనపు భారంగా మారుతోంది.

కొన్ని ఘటనలు

నాగర్? కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ రైతు గతేడాది రూ.లక్ష బ్యాంకు రుణం పొందారు. సరైన దిగుబడి రాక చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఈసారి రుణ గడువు దాటిపోతుందని తప్పనిసరి పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించాడు. రెండు రోజులకే రూ.లక్షకు రూ.2 వేలు వడ్డీ ఇస్తానని ఒప్పందంతో అప్పు తెచ్చుకున్నారు. వనపర్తి జిల్లా పెద్ద మందడికి చెందిన ఓ రైతుకు రూ. 1.50 లక్షల పంట రుణం ఉంది. ఆయన వద్ద రూ.50 వేలే ఉన్నాయి. బ్యాంకుకు వెళ్తే మొత్తం చెల్లించాలని చెప్పడంతో రెండు, మూడు రోజులకే రూ.లక్షకు రూ.2500 చెల్లిస్తానని అప్పుతెచ్చారు. గద్వాలకు చెందిన కర్షకుడు రెన్యువల్? కోసం బ్యాంకుకు వెళ్లగా మొత్తం చెల్లించాలని అధికారులు చెప్పడంతో దళారులను ఆశ్రయించి వారం రోజుల కోసం రూ.లక్ష రూపాయలు అప్పుగా తెచ్చి అదనంగా రూ.3000 వడ్డీగా చెల్లించాడు.మహబూబ్?నగర్?కు చెందిన రైతు పాత రుణం చెల్లించేందుకు రూ.3 లక్షల కోసం రెండు రోజులకే రూ.6 వేలు వడ్డీ ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నాడు. నవీకరణ కాగానే చెల్లించాడు.మక్తల్?లో రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని రూ.2 నుంచి రూ.4 చొప్పున వడ్డీ వసూలు చేస్తున్నారు. ఇక్కడ బ్యాంకు పరిసరాల్లోనే దళారులు ఉంటూ ఉపాధి మార్గం చేసుకున్నారు. అవరమైన డాక్యుమెంట్లు అప్పటికప్పుడు తయారు చేసి ఇస్తున్నారు.

యూరియా అందించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం

- సమైక్య రాష్ట్ర పరిస్థితులు పునరావృతం
- బీఆర్ఎస్ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు

టీ మీడియా,ఆగష్టు 11, వేములవాడ :

రైతులకు కనీసం పంటకు నీరు అందించకపోగా ఆరుగాలం కష్టపడి సాగు చేసుకున్న పంటలకు యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మండిపడ్డారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో....రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెలకొన్న యూరియా సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడంతో పాటుగా రైతుల అవసరాలకు సరిపడే విధంగా సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. జిల్లాలో సాగు విస్తీర్ణం, పంటల వివరాలు సేకరించి అవసరమయ్యే ఎరువులపై ముందస్తు ప్రణాళిక చేయాల్సి ఉంటుందని సూచిస్తూ...జిల్లా లో ముందస్తు ప్రణాళిక చేయకపోవడం వల్లే బస్తా యూరియా కోసం గంటల తరబడి అర్ధరాత్రి వరకు వేచి ఉండాల్సిన పరిస్థితులకు కారణమైన యంత్రాంగంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నాలుగైదు రోజులుగా అన్నదాతలు.. యూరియా కోసం నానా అవస్థలు పడుతుంటే.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఘాటుగా విమర్శించారు. నాలుగు రోజుల క్రితం ఆయన సొంత గ్రామం రుద్రంగిలో యూరియా కోసం అన్నదాతలు దాదాపు పది గంటల పాటు నిరీక్షణ చేసిన విషయం తెలిసి కూడ ఆయన స్పందించక పోవడం బాధకరమన్నారు. ఈ సమస్య బయటకు రాగానే ఒక విప్‌గా యుద్ధప్రాతిపదికన కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి.. జిల్లాకు కావాల్సిన యూరియా ఎంత? ఎంత వచ్చింది? ఇంకా ఎంత రావాల్సి ఉంది.. అలాగే కొరత ఏర్పడేందుకు కారణాలు ఏమిటీ? లోపాలు ఎక్కడున్నాయి? అనే అంశాలను లోతుగా పరిశీలించి పరిష్కారం కోసం చర్యలు చేపట్టడంలో విప్ తో పాటుగా అధికారులు విఫలమయ్యారని, ఫలితంగానే ఈ సమస్య రోజురోజుకు జఠిల మవుతుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ లేనంత యూరియా కొరత రాజన్న సిరిసిల్ల జిల్లాలో అందులోనూ. వేములవాడ నియోజకవర్గంలో తలెత్తినట్లు కనిపిస్తుందన్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనం.. సోమవారం చందుర్తి, సనుగుల తదితర సొసైటీల వద్ద పోలీసుల పహార మధ్య యూరియా పంపిణీ చేయడం దీనికి సాక్ష్యమన్నారు. యూరియా కొరతపై ఇటీవల ఇద్దరు రైతులు రుద్రంగిలో వాస్తవాలు మాట్లాడితే.. ఆది మీడియా వక్రీకరణ చేసిందంటూ.. తెల్లవారే సరికి స్పందించి సదరు రైతులను పిలిపించి.. వాయిస్‌లు రికార్డు చేయించి.. ఓ రైతు తో సారీ చెప్పే పరిస్థితి తీసుకొచ్చిన కాంగ్రెస్ నాయకులు... మూడు నాలుగు రోజులుగా రైతులు యూరియా కోసం నానా ఇబ్బందులు పడుతున్న ఎందుకు స్పందించడం లేదో ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఒకరద్దరు కాదు.. వందలాది మంది రైతులు అందులోనూ మహిళా రైతులు ఇండివద్ద వారి పని విడిచి పెట్టుకొని.. గంటల తరబడి యూరియా కోసం కేంద్రాల వద్ద బారులు తీరి నిలడటం... అలాగే చెప్పులను క్యూలో పెట్టి నిరీక్షించడంచూస్తే..మళ్లీసమైక్య రాష్ట్రంలోని పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు ఎత్తిపోయక ఇప్పటికే సాగు నీటికోసం అన్నదాతలను ఆగం చేస్తున్న ప్రభుత్వం.. అష్టకష్టాలు పడి వేసుకున్న పంటలకు సకాలంలో యూరియా ఇవ్వక రైతులపై కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతుందన్నారు. రైతుల పట్ల చూపుతున్న వివక్షతను బీఆర్ఎస్ పక్షాన సహించే ప్రశ్నేలేదన్నారు. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్... రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తే.. కాంగ్రెస్ మాత్రం రోజురోజుకు అన్నదాతను అన్నిరకాలు ఇబ్బందులు పెడుతూ వస్తుందన్నారు. ఇప్పటికైనా యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని.. ఈ సమస్యను ఎప్పటిలోపు పరిష్కరిస్తారో యుద్ధప్రాతిదికన విప్ తో చెప్పాలని డిమాండ్‌చేసారు. లేనిపక్షంలో.. విప్‌తో పాటుగా ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. అలాగేయూరియా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వ తీరుకునిరసగా.. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ సమస్యను ఎదుర్కొంటున్న వేములవాడ నియోజకవర్గాలోని మండలాల్లో..నిరసన కార్యక్రమాలు చేపట్టి రైతుపక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. రైతుల సమస్యల పట్ల సర్కార్ స్పందించకపోతే రైతులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వానికి బుద్ధిచెపుతామన్నారు. రైతుల ఆక్రోషం, అవేదన కట్టలు తెంచుకోక ముందే..యూరియా సమస్యను పరిష్కరించాలని, దీనిపై స్పష్టత ఇవ్వడంతోపాటుగా. రైతుల అవసరాలకు సరిపడే విధంగా ఏ తేదీలోపు సరఫరాచేస్తారో చెప్పాలని చల్మెడ లక్ష్మీనరసింహారావు డిమాండ్ చేసారు.

ఏపీలో జోరుగా వర్షాలు

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- పలుచోట్ల స్తంభించిన రాకపోకలు

టీ మీడియా,ఆగష్టు 11, అమరావతీ బ్యూరో :

బంగాళాఖాతంలో వెనువెంటనే అల్పపీడనాలు ఏర్పడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. నైరుతి బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే ఆరు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ నెల 18న మరో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే ఏపీలో పలు ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపైకి వరద నీరు రావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల పంటలు నీట మునిగాయి. దీంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి రాయలసీమ జిల్లాల్లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వైఎస్సార్ కడప జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సిద్ధవట వద్ద నది పరవళ్లు తొక్కుతోంది. కొంతకాలంగా వర్షాభావంతో ఎడారిని తలపించిన పెన్నా నది ఒక్కసారిగా జలకళను సంతరించుకుంది. క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. ఈ దృశ్యాన్ని చూసేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు. నది వద్ద సెల్ఫీలు తీసుకుంటూ సరదాగా గడుపుతున్నారు.మరోవైపు వైఎస్సార్ కడప జిల్లాలో జలపాతాలు సవ్వడి చేస్తున్నాయి. కొండాపురం మండలం చామలూరు వద్ద బాలప్పకోన సమీపంలోని ఎర్రమలకొండల పైనుంచి దిగువకు నీరు దూకుతూ కనువిందు చేస్తోంది. చుట్టూ దట్టమైన అడవి మధ్యలో ఎత్తైన కొండపై నుంచి సుమారు 30 అడుగుల కిందికి పాలనురగలా పడుతోంది. దాదాపు ఆరేళ్ల తర్వాత జలపాతం కనువిందు చేయడంతో దానిని తిలకించేందుకు స్థానికులతో పాటు పర్యాటకులు తరలి వస్తున్నారు.చాపాడు మండలం సీతారామపురం వద్ద కుందూనదిపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి వస్తున్న వరద నీటితో పాటు కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో కుందూ పరివాహక ప్రాంతంలోని వాగులు, వంకల నుంచి నీరు వచ్చి చేరుతోంది. ఫలితంగా సీతారామపురం వద్ద దాదాపు 18,000ల క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వరద ప్రవాహం వెంట వస్తున్న గుర్రపు డెక్క పెద్ద ఎత్తున కొట్టుకొని వంతెన కింద నుంచి వరద వెళ్లే మార్గంలో అడ్డుపడుతోంది. నిర్లక్ష్యం చేసే వంతెనకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కర్నూలు జిల్లాలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఆస్పరి మండలంలో పుప్పాలదొడ్డి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఫలితంగా బిల్లేకల్-ఎమ్మిగనూరు మధ్య వాహన రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు హంద్రీ వాగుకు వరద పొటెత్తడంతో వలకొండ గ్రామంలోకి నీరు వచ్చి చేరింది. గూడూరు మండలం పెంచికలపాడు వద్ద వక్కెర వాగు పొంగి పొర్లుతోంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పత్తికొండ మండలం అటికలగుండు గ్రామంలోకి వర్షపు నీరు చేరింది.ఆదోని మండలంలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బసాపురం గ్రామంలో మేక దూడ వంక పొంగి పొర్లుతోంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆదోని పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరం ఉన్న తమ ఊరికి వంక ప్రవాహం వల్ల రాకపోకలు నిలిచిపోయాయని బసాపురం గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి వీధులన్నీ జలమయమయ్యాయి. ఈ క్రమంలో స్థానిక గ్రంథాలయం సర్కిల్ మార్గంలో ఇంటికి వెళ్తున్న 65 ఏళ్ల నాగరాజు అనే వ్యక్తి జారిపడి నీట మునిగి మృతి చెందాడు. ఈ ఉదయం పారిశుద్ధ కార్మికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్?మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మరోవైపు భారీ వర్షానికి ముదిగుబ్బ మండలం గంగిరెడ్డిపల్లి-కొడవండ్లపల్లి గ్రామాల మధ్య మద్దిలేరు వాగుపై ఉన్న వంతెన కొట్టుకుపోయింది దీంతో 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయిమరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంలో 1,99,714 క్యూసెక్కులు చేరుతోంది. జలాశయం నుంచి ఔట్ ఫ్లో 1,00,800 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 35,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,485 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.20 అడుగులకు పెరిగింది. అదేవిధంగా పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 194.30 టీఎంసీలుగా కొనసాగుతోంది.

దేశంలో మరో 476 పార్టీల రద్దుకు

ఈసీ చర్యలు

తెలుగు రాష్ట్రాల నుంచి 26 పార్టీలు డీలిస్టింగ్

టీ మీడియా,ఆగష్టు 11, ఢిల్లీ బ్యూరో :

దేశంలో 476 నమోదిత, గుర్తింపులేని రాజకీయ పార్టీలను డీలిస్ట్ చేసే ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టింది. గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికలోనైనా పోటీచేయడం వంటి కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైన కారణంగా వాటిని డీలిస్ట్ చేయనున్నట్లు ఈసీ తెలిపింది. ఇప్పటికే ఎన్నికల చట్టాలను పాటించడంలో విఫలమైన 334 నమోదిత, గుర్తింపులేని రాజకీయ పార్టీలను ఈసీ జాబితా నుంచి తొలగించింది. రెండో విడతలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని మరో 476 పార్టీలను గుర్తించినట్లు ఈసీ వెల్లడించింది. ఆయా పార్టీలకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణలు తెలుసుకుంటారని, తద్వారా పార్టీలకు మరో అవకాశం ఇవ్వనున్నట్లు ఈసీ పేర్కొంది.తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు ఈసీ తెలిపింది. ఈ మేరకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీగా జాబితాను రిలీజ్? చేసింది. ఉత్తర్?ప్రదేశ్?లో 121, మహారాష్ట్రలో 44, తమిళనాడులో 42, దిల్లీలో 41 పార్టీలు ఉన్నాయి. ఎన్నికల వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ తెలిపింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు (రిజర్వేషన్ అండ్ ఎలాట్‌మెంట్) ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఇటీవల ఈసీ స్పష్టం చేసింది.2001 నుంచి పార్టీలను డీలిస్ట్ చేసే ప్రక్రియను ఈసీ చేపడుతోంది. ఐతే చట్టంలో అలాంటి నిబంధన ఏమీ లేదంటూ డీలిస్ట్ ప్రక్రియను సుప్రీంకోర్టు నిలిపివేసింది. కానీ డీలిస్ట్ అయిన పార్టీలు తగిన వివరణ ఇస్తే మళ్లీ గుర్తింపు ప్రక్రియ అవసరం లేకుండానే వాటిని లిస్ట్ చేస్తామని ఈసీ చెప్పడంతో సుప్రీం అంగీకరించింది. ఒకసారి రాజకీయ పార్టీగా లిస్టైతే వాటికి పన్ను మినహాయింపు వంటి పలు వెసలుబాట్లు ఉంటాయి. గతంలో కొన్ని పార్టీలు ఆదాయపు పన్ను, మనీలాండరింగ్ నిరోధక చట్టాలను ఉల్లంఘించాయి.

గ్యాస్ స్టవ్,సిలిండర్ల రిపేరు షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

- యజమానుల బైండోవర్... • రీఫిలింగ్ చేయడం చట్టరీత్యా నేరం

టీ మీడియా,ఆగష్టు 11, రామగుండం ప్రతినిధి :

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్,ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో కలిసి,గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లక్ష్మి నగర్ లో కొంతమంది గ్యాస్ స్టవ్లు సిలిండర్ల రిపేరు పేరుతో షాప్ లలో పెద్ద గ్యాస్ సిలెండర్ నుండి చిన్న సిలెండర్ లలో గ్యాస్ రీఫిలింగ్ చేస్తున్నారు, అని సమాచారం మేరకు ప్రజా భద్రత చర్యలలో భాగంగా గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని అన్ని గ్యాస్ స్టవ్, సిలెండర్ వస్తాపులకు సంబంధించిన షాపులని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...కొంతమంది షాపు యజమానులు, కొంతమంది వ్యక్తులు అక్రమార్జనకు అలవాటు పడి చట్ట విరుద్ధంగా పెద్ద సిలిండర్ లను గ్యాస్ రిపేర్ షాపు యజమానులకు అమ్మడం,అట్టి గ్యాస్ ను షాప్ యజమానులు చిన్న సిలిండర్లలోకి,ఎలక్ట్రిక్ డిసి మోటార్ల ద్వారా పైపులు బిగించి కార్లలో గ్యాస్ రీఫిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలా గ్యాస్ నింపే క్రమంలో కొద్దిరోజుల క్రితం గ్యాస్లు సిలిండర్ నుండి మంటలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారని, కొంతమంది వెంటనే స్పందించడం వల్ల మంటలు ఆర్పగలిగారని లేకుంటే పెద్ద ప్రమాదం జరిగేది అన్నారు. చట్ట విరుద్ధంగా సిలిండర్ ల నుంచి గ్యాస్ రీఫిలింగ్ చేయడం నేరం వారికి సిలెండర్ లు అమ్మి సహకరించిన వారు కూడా నేరస్తులుగా పరిగణించబడతారు. ప్రజలు నివాసం మరియు రద్దీగా ఉండే ప్రాంతాల్లో, షాప్ లలో నింపి ఉన్న గ్యాస్ సిలెండర్స్ నిల్వ చేయడం ప్రమాదకరం. వాటిని గ్యాస్ గోదాం లలోనే ఉంచాలి.గ్యాస్ స్టవ్,సిలెండర్ షాప్ లలో రీఫిలింగ్ చేయడం అనేది ప్రమాదకరం.ఇలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ప్రజా భద్రతకు,జీవనానికి భంగం కలిగించే విధంగా భవిష్యత్తులో చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడకుండా, ప్రవర్తించకూడదని, ముందస్తు చర్యలలో భాగంగా గ్యాస్ స్టవ్ లు, సిలిండర్లు రిపేరు చేసే యజమాలను అందులో పని చేసే వారిని బైన్డోవర్ చేయడం జరిగిందని సిఐ కి ప్రకటన తెలిపారు.

ముఖ్యమైన అంశాలపై వివరంగా చర్చించా

(మొదటిపేజీ తరువాయి..)

డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ తర్వలో భేటీ కానున్నారు. ఆ భేటీకి జెలెన్‌స్కీని కూడా పిలిచే యోచనలో ఉన్నట్లుగా తెలిసింది. ఈ క్రమంలో ఈ టెలిఫోన్ సంభాషమ ప్రాధాన్యతను సంతరించుకుంది.ఉక్రెయిన్‌కు సంబంధించి ఇటీవల జరిగిన పరిణామాలపై జెలెన్‌స్కీతో మాట్లాడనని ప్రధాని మోదీ తెలిపారు. జెలెన్?స్కీ తన అభిప్రాయాలు నాతో పంచుకున్నారు. ఈ వివాదాన్ని వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కరించడంపై భారత్ స్థిరమైన వైఖరి గురించి తెలియజేశాను. యుద్ధం ముగింపు విషయంలో సాధ్యమైన ప్రతి సహకారాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. అలాగే ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ చేసిన పోస్ట్?లో రాసుకొచ్చారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం

(మొదటిపేజీ తరువాయి..)

ఓర్చుకుని మహిళలకు 'స్త్రీ శక్తి' పథకం అమలు చేస్తుంటే వైఎస్సార్సీపీ ఓర్చుకోలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు మేలు చేస్తుంటే సాక్షి మీడియా విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి తల్లి, చెల్లికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 'స్త్రీ శక్తి' పథకం పూర్తిగా అమలులో ఉంటుందని తేల్చిచెప్పారు.పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు 74 శాతం రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో నడుస్తున్నాయని వీటిలోనే ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తారని అన్నారు. అందువల్ల ఈ బస్సుల్లోనే ఉచిత ప్రయాణాన్ని అమలు చేసి, ఎక్కువ మందికి లాభం చేకూరుస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని, పథకం దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల బస్సుల్లో ఒకేసారి అమలు చేస్తే ఆర్టీసీపై భారీ భారం పడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా రోజూ లక్షలాది మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారని మంత్రి వెల్లడించారు.

అవినీతిని అడ్డుకుంటున్నారు

(మొదటిపేజీ తరువాయి..)

పెండింగ్‌లోనే ఉంటుంది. ఒకవేళ న్యాయ విచారణకు అనుమతి వచ్చినా కింది కోర్టు శిక్ష విధిస్తే నిందితులు సుప్రీంకోర్టు దాకా వెళ్తారు. కేసు కొట్టేస్తే ఏసీబీ అధికారులూ వెళ్తారు.

ఈ ఒక్క కేసులోనే ఈ మాత్రమైనా

1994 సంవత్సరంలో సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్‌కు సంబంధించి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సుప్రీంకోర్టు 2014 సంవత్సరంలో నిందితుడి ఆస్తులు స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అప్పట్లో రూ.20 లక్షల అక్రమాదాయం కనుగొన్నారు. చివరి నిమిషంలో నిందితుడి భార్య సుప్రీంకోర్టులో ప్రత్యేక పిటిషన్ దాఖలు చేసింది. ఏసీబీ అధికారులు అక్రమాదాయంగా చెబుతున్న ఆస్తులు తన భర్త సంపాదించినవి కావని పేర్కొన్నారు. ఈ ఒక్క కేసులోనే ఈ మాత్రమైనా పురోగతి ఉంది.

ఏళ్ల తరబడి ఆలస్యం

పాత వాటితో కలిపి 2024 సంవత్సరంలో ప్రభుత్వం మొత్తం 105 కేసుల్లో న్యాయ విచారణకు అనుమతించింది. ఇందులో 2018 సంవత్సరంలో నాటి కేసు ఒకటి కాగా, మూడు 2019 సంవత్సరం నాటివి. 2020, 21 సంవత్సరాలకు సంబంధించి 5 చొప్పున ఉన్నాయి. 2022 కేసులు 12. కొన్నింటిలో న్యాయ విచారణకు అనుమతి ఇవ్వడానికి ఎన్ని సంవత్సరాలు పడుతోందో ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గతంలో న్యాయ విచారణ జరుగుతున్నప్పుడు కూడా మధ్యలో అనుమతి నిరాకరించిన సందర్భాలు కూడా ఉన్నాయి.ఆ తరువాతే ఆస్తులను స్వాధీనం చేసుకునే అవకాశం : అవినీతి నిరోధక చట్టం ప్రకారం అక్రమార్కుల ఆస్తులను కోర్టుకు తాత్కాలికంగా ఎటాచ్ చేస్తారు. అయితే ఆ ఆస్థులన్నీ నిందితుల అధీనంలోనే ఉంటాయి. కాకపోతే వాటిని అమ్మకూడదు. వాటి ద్వారా వచ్చే ఆదాయం పొందవచ్చు. సుప్రీంకోర్టు వరకూ వెళ్లిన తరువాత అక్కడ కూడా అవి అక్రమాస్తులేనని తీర్పు వచ్చినప్పుడు మాత్